ANDHRA BHOOMI
SECUNDERABAD. ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phones: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6.

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

నల్లీస్ సిల్క్ హౌస్
పట్టు చీరెల వ్యాపార కేంద్రము
శాంతి సినిమా ఎదుట,
నారాయణగూడ, హైదరాబాద్ - 29
ఫోన్ నెం. 66979.
(BAP)

పండ్లి కుమారులకు
మూడుగులు, షర్టింగులు
ప్రత్యేకింపబడిన అసాధారణ రకాలలో గలవు
ఇంకా దరించుటకు సిద్ధముగానున్న గార్మెంట్లు
బూల్ చంద్ అండ్ కంపెనీ
అబిడ్స్ రోడ్ హైదరాబాదు. ఫోను 86289

113138

సంపుటి : 14 సంచిక 222 • సికిందరాబాద్ 20—5—1974 సోమవారం • 4 పేజీలు : 14 పైసలు

సమ్మె కొనసాగించడానికి కార్యాచరణ సమితి నిర్ణయం

దృఢంగా నిలచి, ప్రభుత్వ ఎత్తుగడలను భగ్నంచేయాలని రైల్వేసిబ్బందికి విజ్ఞప్తి

ప్రభుత్వానికి ప్రతిపక్ష నాయకుల హెచ్చరిక

న్యూఢిల్లీ మే 19 (పి.టి.ఐ.)

రైల్వే సమ్మెను అణచివేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బయోత్పాతం సృష్టించే పద్ధతులను అవలంబించడం, రైల్వే ఉద్యోగులను లొంగబాటుకు ఒత్తిడి తెచ్చేయత్నం రైల్వేల పక్షమ నిర్వహణకు ఎంతమాత్రం తోడ్పడతాయని ప్రతిపక్షాలకు చెందిన అరుగురు పార్లమెంటు సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రైల్వేలు జాతీయ జీవనంలో జీవనాడి కనుక, అవి నష్టకరంగా పనిచేయని పక్షంలో దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడడం అపాయకరమని అరుగురు ప్రతిపక్షనాయకులు వేదికపై జారీచేసిన సంయుక్త ప్రకటనలో చెప్పారు.

అటి పరిణామాలన్నిటికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని వారు చెప్పారు.

సంయుక్త ప్రకటనపై శ్రీ యు కు ఎన్. ఎస్ జోషి (సోష), పి. రామమూర్తి (మార్క్సిస్టు), డి తేగండి (జనసంఘ్), ఎన్. ఎమ్. జోషీ (సి. పి. ఐ), మధులిమాయి (సోష), మధుదండావతే (సోష) సంతకాలు చేశారు

మార్క్సిస్టుపార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయబోసు నేడు బొంబాయిలో విలేకరులతో మాటాడుతూ, రైల్వే సమ్మె సత్యంగా పరిష్కారం కాకపోతే, సమ్మెను విస్తృత ప్రాతిపదికపై నిర్వహించే నిమిత్తం ప్రతిపక్ష పార్టీలు, ట్రేడ్‌యూనియన్ యోధులతో కలసి ఉమ్మడి కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని చెప్పారు.

ప్రధానితో చర్చలపై జాతీయ సమన్వయ సంఘానికి ప్రతిపక్షనాయకుల వివరణ

న్యూఢిల్లీ, మే 19 (పి టి ఐ)

రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సంఘం కార్యాచరణసమితి నేటి రాత్రి సమావేశమై, మరింత దృఢసంకల్పంతో సమ్మెకొనసాగించడానికి నిర్ణయించినది.

రైల్వే సిబ్బంది దృఢంగానిలిచి, పోరాటం కొనసాగించాలనీ, తమమహోద్యమాన్ని అణచివేయడానికి ప్రభుత్వయత్నాలన్నిటినీ తగ్గం చెయ్యాలని సుదీర్ఘంగా సాగిన సమావేశంలో కార్యాచరణ సమితి తీర్మానించింది.

వివిధ పరిణామాలను కూలంకషంగా పరిశీలించి, పరిస్థితిని సింహావలోకనంచేసిన మీదట, సమ్మె కొనసాగించాలనీ జాతీయ సమన్వయ సంఘం నిర్ణయం గౌ కొన్నదని కార్యాచరణసమితి ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

రైల్వే సమ్మెలో ప్రస్తుతం వెంకొన్న ప్రధానితో చర్చలపై జాతీయ సమన్వయ సంఘం సభ్యులను నేడు కలుసుకొని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో చేసిన జరపిన చర్చల గురించి వివరించారు.

రైల్వే సిబ్బంది కోర్కెలపై సానుభూతి పరిష్కారం పొందించడానికి తాము చేయగలిగినదంతా చేశామని ప్రతిపక్ష పార్టీల నాయకులు తెలిపారు.

గౌరవప్రదమైన పరిష్కారం పొందించడానికి పార్లమెంటులో ప్రాతినిధ్యం లేని ఇతర రాజకీయ పార్టీలు, కేంద్ర ట్రేడ్ యూనియన్ సంస్థలు, రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సంఘం చయత్నాలు కొనసాగించాలని ప్రతిపక్షాల నాయకులు సూచించారు. అటి ప్రయత్నాలకు తమ సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయనికూడా వారు హామీ ఇచ్చారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో జరిపిన చర్చల దృష్ట్యా రైల్వే సమ్మె పరిస్థితిపై ప్రతిపక్ష పార్టీల నాయకుల విడిగా సమావేశమై సింహావలోకనం చేశారు

శ్రీ ఎన్ ఎన్. మిశ్రా ప్రతిపక్షకాంగ్రెస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి శ్రీ సరుర్ ముర్తీ (మార్క్సిస్టు) శ్రీ భూపేశ్ గుప్త (సి పి ఐ) శ్రీ మధుదండావతే (సోషలిస్టు) శ్రీ జగన్నాథరావు జోషి (జనసంఘ్) ప్రభృతులు హాజరయ్యారు.

భోపాల్‌లో రైల్వేసమ్మె అనుకూల ప్రదర్శనలు: ముగ్గురి అరెస్టు

భోపాల్, మే 19 (పి టి ఐ)

రైల్వేసమ్మెకు మద్దతుగా గత బాలుగురోజుల నుండి భోపాల్ రైల్వేస్టేషన్ సమీపంలో పోలిస్టుపార్టీ కార్యకర్తలు ఇద్దరు నిరసనదీక్షజేశారు. మార్క్సిస్టు కార్యకర్తలు ముగ్గురు నేడు ఉదయం దక్షిణ ఎక్స్‌ప్రెస్ ఇంజను ఎదుటగా నిలబడి సత్యాగ్రహంకోసి అరెస్టు అయినారు. వీరిని రైల్వేపోలీసు అరెస్టు చేశారు.

సమన్వయ సంఘం ఆరోపణపై రైల్వే మంత్రిత్వశాఖ ఖండన

న్యూఢిల్లీ మే 19

సమ్మె కాలంలో రైల్వేలు అనుసరించిన శిక్షలేని సిబ్బందిలో ట్రెయిన్ సర్వీసులు నిర్వహిస్తున్నారని సమ్మెచేస్తున్న రైల్వే ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఒకరు చేసిన ప్రకటన నిరాధారమైనదనీ, ప్రజలను తప్పుతోవ పట్టించేందుకు మాత్రమే ఈ ప్రకటన ఉద్దేశించినదనీ రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ చెప్పారు.

రైళ్లను నడపడానికి సుశిక్షితులైన, అనుభవంగడించిన ఉద్యోగులను మాత్రమే నియమించడం జరుగుతున్నదనీ, నిరక్షులు, ప్రయోజకులు, రైలుపట్టాల భద్రతకు రైల్వేలు అవసరమైన జాగ్రత్త తర్యలన్నీ తీసుకొంటున్నాయనీ ఆ ప్రతినిధి స్పష్టం చేశారు.

మన్మాడు రైలు ప్రమాదాలు ఇంకా ఎక్కువగా జరుగగలవని సమ్మె దారులైన రైల్వే ఉద్యోగుల సంఘం ప్రకటించగలదో ఉద్దేశ్యం తాము విద్రోహ చర్యలకు ఇంకా ఎక్కువగా పాల్పడగలమని బెదిరించడమే అయితే, విద్రోహ చర్యలకు పాల్పడే వారి పట్ల నిర్దాక్షిణ్యంగా, కఠినంగా వ్యవహరించడం అర్థమవుతుని ప్రభుత్వం స్పష్టం చేయదలచినట్టు ఆ ప్రతినిధి అన్నారు. ఇలాంటి విద్రోహ చర్యలను జాతి వ్యతిరేక చర్యలుగా పరిగణిస్తారనీ ప్రభుత్వం గానీ, ప్రజలు గానీ ఈ చర్యలను సహించడం జరగదనీ ఆయన స్పష్టం చేశారు.

దేశంలో అనేక ప్రాంతాలలో రైలు పటాలపై విప్ పేట్లు స్లీపరు తొలగింపుకు సంబంధించిన అధికారుల ధృష్టికి వచ్చాయనీ కూడా ఆయన చెప్పారు.

కర్నూలు సారా త్రాగి గుంటూరు జిల్లాలో 24 మంది మృతి

హైదరాబాద్, మే 19 (పి టి ఐ)

కర్నూలు సారా త్రాగినందువల్ల తెలంగాణ, గుంటూరు జిల్లాలలో నేడు 24 మంది మరణించినట్టు సాయంత్రం ఇక్కడ వైద్యశాఖ డైరెక్టరు సమాచారం అంది ది.

మరణించినవారు పెదపర్లపూడి రేపేంద్రపాడు, చిలుపూరు, కె సి పర్కూపెనుమాక, నడమర్రు గ్రామాలకు చెందినవారని ఆం ధ్రభూమి విజయవాడ ప్రతినిధి తెలియజేశారు.

విజయవాడలోని అధికారులకు రాష్ట్ర రాజధానిలోని అధికారులకు మధ్యాహ్నం వరకు అందిన లెక్కల ప్రకారం మరణించినవారి సంఖ్య పద్దెనిమిది మాత్రమే

గుంటూరు అస్పత్రిలో చికిత్స పొందుతున్న పద్నాలుగు మందిలో ఇద్దరి పరిస్థితి సమాదకరంగా ఉన్నదనీ, మరి ముప్పైఐదు మందిని చుట్టుపట్ల గ్రామాల నుండి ఈ అస్పత్రికి తీసుకొని వస్తున్నారనీ వారు మార్గ మధ్యంలో ఉన్నారనీ, మంగళగిరి అస్పత్రిలో 38 మందికి చికిత్స చేస్తున్నారనీ నేడు మధ్యాహ్నం గుంటూరు పి. టి. ఐ. విలేకరి వార్త పంపారు.

కొన్ని వందల మంది ఈ కల్తీ సారా త్రాగి ఉంటారు కాబట్టి ఎంత మంది అస్వస్థపడింది ఎంత మంది మరణించింది ఇప్పు

(మిగతా 2వ పేజీలో)

అణ్వస్త్ర పరీక్ష జరిపిన ప్రాంతంలో అత్యంత సుందర పర్వతాకారం

న్యూఢిల్లీ, మే 19 (పి టి ఐ)

రాజస్థానలోని ఎడారిలో నిన్న జరిగిన అణ్వస్త్ర పరీక్ష నిర్వహించిన ప్రాంతంలో ప్రకృతి దృశ్యంలో కొంత మార్పు కనవచ్చింది

అంతకుపూర్వం మట్టుకైన ఎత్తు ప్రదేశం కానరాని ఆ ఎడారి ప్రదేశంలో ఈ అణ్వస్త్ర ప్రయోగం వలితంగా ఆకాశాన్నంటుతూ అత్యంత సుందరంగా ఒక పెద్దకొండ దానంతట అదే ఏర్పడింది

ఈ దృశ్యాన్ని కళ్ళారా చూచిన ఖాటా అణుశక్తి కేంద్రం డైరెక్టర్ డాక్టర్ రామన్న నిన్నటి రాత్రి రేడియో ఇంటర్వ్యూలో ఈ విషయం చెప్పారు

అణ్వస్త్ర ప్రదేశం ప్రేలుడు సంభవించగానే భూమ్యాకర్షణం ఇనుక రాళ్లు అత్యద్భుతంగా పైకెగయటం కొలంగు కిలోమీటర్ల దూరంనుండి మేము గమనించాము అని చెప్పారు డాక్టర్ రామన్న

గాలిలోని అణుధార్మిక శక్తి దాదాపు పూర్తిగా తగిపోయిందనీ వాతావరణ స్థితి పరిశీలన విభాగం నుండి సూచనలందగానే కృత్రిమంగా ఏర్పడిన ఆ కొండను దగ్గరగా వెళ్ళి చూడవచ్చునని మేము భావించాము ఆ కొండ నుండి సుమారు దూరం వరకు మాత్రం మేము వెళ్ళగలిగాము కృత్రిమంగా ఏర్పడిన ఆ కొండ అత్యంత సుందరంగా మారుకనవచ్చింది అన్నారాయన.

ఆకొండ ఎత్తును, పరిధిని జాగ్రత్తగా లెక్కలు కట్టవలసి యున్నది. అయితే దాని శాస్త్రీయ కొలతలను మీటరు ఉండవచ్చునని మేము అనుకుంటున్నాం. ఎత్తు ఎంత ఉంటుందో ఇమిడ్కా గా చెప్పేందుకు కుదరడం లేదు కాని పూర్వం అక్కడ ఎన్నడూ లేని రీతిలో అది అకస్మాత్తుగా కనవచ్చింది అని చెప్పారు డాక్టర్ రామన్న.

కారు-లారీ ఢీకొని ఐదుగురి మృతి

సూరత్ మే 19 (పి టి ఐ)

సూరత్ సమీపంలో నవసారి వద్ద జాతీయ రహదారిపై నేడు వేకువ జామున కారు ప్రక్కన ఢీకొనగా కారులో ఉన్న ఐదుగురు వ్యక్తులు మరణించారు. మరి ముగురికి బలమైన గాయాలు తగిలాయి.

సిక్కిమ్‌కు రాజ్యాంగ సలహాదారును పంపడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, మే 19 (పి. టి. ఐ)

సిక్కిం ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను పూర్తి చేయడానికి వీలయిన మార్పుల రాజ్యాంగ వ్యవస్థను ఏర్పరచడానికి తగు సలహాలు ఇచ్చే నిమిత్తం భారత ప్రభుత్వం రాజ్యాంగ సలహాదారును పంపుతుంది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ విదేశాంగశాఖ కార్యదర్శి కేవల్ సింగ్‌తో సిక్కింరాజ్యాల్ గత మూడు రోజులుగా జరిపిన చర్చలను పునస్కరించుకొని ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

భారతీయ అణుశక్తి పరీక్ష పట్ల భుట్టో కలవరం

న్యూఢిల్లీ మే 19 (పి టి ఐ)

భారతదేశం నిర్వహించిన అణుశక్తి పాంచ పాటవ పరీక్ష పాకిస్తానకు పమాదకరమైనదనీ దీర్ఘ సంతులంగల పాకిస్తాన్ ఈ బెదరి పుకులలో గబోదనీ పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో నేడు లాహోర్‌లో పత్రికా లేఖరులు సమావేశంలో వక్కటించినట్టు పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

ఈ అణ్వస్త్రాల బెదరి పుకలు పాకిస్తాన్ లొంగిపోదనీ ఆ పరిస్థితి రానివ్వనని తాను జాతికి హామీ ఇస్తున్నానని భుట్టో ప్రకటించారు.

"ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్‌తో ఈ విషయం చెప్పాడు దేస్తున్నాము విదేశాంగ మంత్రిత్వశాఖకార్యదర్శి శ్రీ ఆగా షాహీ రైతా, పాన్ బిటన్ మొదలగు దేశాలకు వెళ్ళి భారత అణుశక్తి సాధన పయోగంవల్ల ఏర్పడిన పరిస్థితిని అక్కడి పభుత్వాలకు వివరిస్తారు

తాను స్వయంగా సోవియట్ యూనియన్ వెళ్ళి సోవియట్ నాయకులతో ఈ విషయం మాటాడుతానని భుట్టో చెప్పారు

తాష్కెంట్‌లో జరిగే సెంటో కూటమి దేశాల సమావేశంలో ఈసమస్యపై చర్చ లేవదీయాలనీ అమెరికా అధికారులతో ఈ విషయం చర్చించాలనీ రక్షణ విదేశాంగ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ అజీజ్ అహ్మద్‌ను ఆదేశించానని శ్రీ అజీజ్ అహ్మద్ ఆ తరవాత ఢిల్లీకు వెళ్ళి కెనడా ప్రతినిధులతో మాట్లాడుతానని శ్రీ భుట్టో చెప్పారు,

అణ్వస్త్రాలలగం ఐదురాజ్యాలు ఈ విషయంలో ముందుకువచ్చి పాకిస్తాన్‌కు రక్షణ కల్పిస్తామనీ, ఈ ఐదింటిలో కనీసం ఒక అగ్రరాజ్యం తప్పక పాకిస్తాన్‌కు [illegible] ఆయన అన్నారు.

భారతదేశంతో విరుద్ధపడ్డంబడికకు అవకాశంలేదని సిమా చర్చల సందర్భంలో తాను చెప్పారు ఇప్పుడుఅణ్వస్త్రాలన్నీ దూపి బెదరగొట్టడి కాలిట్టి ఇటువంటి ఒప్పందం జరగడానికి ఇకఅసలే అవకాశంలేదని ఆయన అన్నారు

కలుషితాహారం వల్ల 79 మందికి అస్వస్థత

పూనా, మే 19 (పి టి ఐ)

ఇక్కడ ఆర్మ్డ్ పోలీసు శిక్షణా కేంద్రంలో కలుషితాహారం తిని ఇబ్బందిపడిన 79 మంది అభ్యర్థులను నేడు ఆస్పత్రిలో చేర్చారు.

వారందరు నేటి మధ్యాహ్నం శిక్షణ కేంద్రంలోని పంటశాలలో సజ్జరొట్టెలు, పప్పుదారు తిన్నమీదట ఇబ్బందిపడిన వారిలో కొందరు వాంతి చేసుకున్నారు

[illegible] కుండ పంపివేశారు.

లండన్ విమానాశ్రయంలో బాంబు ప్రేలుడు

లండన్ మే 19 (రాయిటర్)

లండన్ విమానాశ్రయంలో కార్లను నిలిపి ఉంచేచోట నేడు ఉదయం బాంబు పేలడంవల్ల విస్తృతంగా నష్టం వాటిల్లిందని విమానాశ్రయం ప్రతినిధి చెప్పారు.

పనిలోచేరాలని సమ్మెదార్లకు రాష్ట్రీ కార్మికమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 19

ఇంకా సమ్మెచేస్తున్న రైల్వేసిబ్బంది వెంటనే సమ్మె విరమించి పనిలోచేరాలని రాష్ట్రీ కార్మికమంత్రి శ్రీ బుకలాపుంజుల దాసు నేడు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రసారం చేసిన ప్రసంగంలో విజ్ఞప్తి చేసారు.

దేశం అర్థిక చిక్కులను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో సమ్మె జేసే పరిస్థితిని మరింత విషమింపజేయడం దేశభక్తి యుతమైనదా అనుపించుకోలేదని శ్రీ బుకలాపుంజుల దాసు తన ప్రసంగంలో అన్నారు.

ఇప్పటికే చాలామంది సమ్మె విరమించుకొని పనిలో చేరారని రైళ్ళ రాకపోకల పరిస్థితి సామాన్యస్థితికి చేరుకుంటున్నదని అంటూ మిగతా పనివారుకూడా వెంటనే పనిలో చేరాలని ఆయన విజ్ఞప్తి చేసారు

అణుశక్తి సాధనం పరీక్ష జరపాలని మూడేళ్ళక్రితమేనిర్ణయం

జగజీవనరామ్ వెల్లడి

న్యూఢిల్లీ మే 19 (పి టి ఐ)

శాంతియుత పయోజనాల కోసం అణుశక్తి సాధనం పాటవ పరీక్ష జరపాలని భారతదేశ మూడేళ్ళక్రితమే నిర్ణయించిందని రక్షణమంత్రి జగజీవనరామ్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

అణుశక్తిని యుద్ధం కోసం వినియోగించాలన్న భారత నిర్ణయాన్ని ఆ యన పునరుద్ఘాటిస్తూ "ఇది మన సైన్యంకోసం కాదని జారికి తెలుసునోనని అన్నారు.

అణ్వస్త్రాలు సమకూర్చుకోవడానికి పాకిస్తాన్‌కుగల అవకాశానికి భారతదేశం శాంతియుత ప్రయోజనాలకోసం అణుశక్తి సాధ్యం పాటవపరీక్ష జరపడానికి ఎటి సంబంధంలేదని శ్రీ జగజీవనరామ్ అన్నారు

తనిదరంగా పాటవ పరీక్ష జరపాలని భారతదేశం ఎప్పుడు నిర్ణయించినదని పశ్నించగా శ్రీజగజీవనరామ్ ఇలా సమాధానమిచ్చారు.

ఇంజినీరింగ్ పనుల కోసం అణుశక్తిని వినియోగించుకోవడం కోసం ప్రభుత్వం తమకు సాధ్యాలు [illegible] ఆరేళ్ళు పని పథాని ఇందిరాగాంధి 1971 జూలైలో అణుశక్తి వ్యవహారాలకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల సమావేశంలో చెప్పారు. గమనించవలసిన విషయం కోసం ఇంజినీరింగ్ పనుల కోసం అణుశక్తిని వినియోగించుకోవాలని సభ్యుల కోరగా పథాని పై విధంగా హామీ ఇచ్చారు.

అణుశక్తి సాధనం పాటవ పరీక్షపట్ల దేశవ్యాప్తంగా హర్షం

న్యూఢిల్లీ మే 19 (పి టి ఐ)

అణుశక్తిసాధనం తొలిపాటవ పరీక్షను జయప్రదంగా నిర్వహించినందుకు భారత ప్రభుత్వాన్ని ముఖ్యంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని భారతీయ శాస్త్రజ్ఞులను అభినందిస్తూ పెక్కుమంది ప్రముఖులు ప్రకటనలు చేసారు.

మనదేశం అణుశక్తిసాధనం పాటవ పరీక్షద్వారా అణుశక్తిపై ఒక అగ్రరాజ్యాం గుత్తాధిపత్యాన్ని దేదించినందుకు దేశంలో సర్వత్రా హర్షామోదాలు వ్యక్తమైనాయి

అణుశక్తిసాధనం పాటవపరీక్ష మనదేశ శాస్త్రజ్ఞుల మహత్తర విజయానికి తార్కాణమని ఎ ఐ సి.సి ప్రధానకార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ పేర్కొన్నారు.

అణుశక్తి రంగంలో సాధించిన ప్రగతిని శాంతియుత ప్రయోజనాలకే వినియోగించుకుంటామనడంలో సందేహమేమీ లేదని ఆయన అన్నారు.

బొంబాయి:—

భారత దేశం భూగర్భంలో అణుశక్తి సాధనం పాటవ పరీక్ష జరిపిందన్న వార్త ఇటీవలి సంవత్సరాలలో విన్న అత్యంత శ్రేయస్కరమైన వార్త అని భారతీయ జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ ఎల్ కె అద్వాని గతరాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

అణ్వస్త్రాలు తయారుచేసే రాజ్యాలతో భారతదేశంకూడా చేరిందన్న వార్త సహజంగానే మమ్మల్ని ఆనందపరవశులను చేసిందని ఆయన అన్నారు.

స్వర్గీయ హోమిజహాంగీర్ భాభా కలలు ఈ రోజుకి నెరవేశాయనీ, ఈ మనతలంలో ఆయనకే దక్కుతుందని ఆయన అన్నారు

మనదేశం అణ్వాయుధాలు తయారు చేసుకోవాలనితపనపార్టీ చాలా ఏళ్ళగా కోరుతూనే ఉన్నదన్న విషయాన్ని జనసంఘ్ అధ్యక్షుడు ఈ సందర్భంగా గుర్తుచేసారు

వెల్లూర్:—

అణుశక్తిసాధనం పరీక్ష ఎప్పుడు ఎక్కడ జరిగిందో తనకు తెలియదని విపక్షాలేమీ తెలియకుండా ఈ విషయంపై వ్యాఖ్యానించడం తగదు ఇష్టం కాదని సర్వోదయ నాయకుడు శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ అన్నారు.

'ఈ అణుశక్తిసాధ్యం అణ్వాయుధమై ఉండి ఉండవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్:—

మనదేశం అణుశక్తి సాధన పరీక్ష జరపడాన్ని ఇక్కడ అన్నివర్గాల ప్రజలు అభ్యర్థించారు

అణుశక్తిసాధనం పాటవపరీక్షను జయప్రదంగా నిర్వహించినందుకు ఆంధ్ర పదేశ్ మాజీమంత్రి శ్రీ టి అంజయ్య ఒక ప్రకటనలో ప్రధాని శ్రీమతి గాంధీని అభినందించారు.

ఈ అణ్వస్త్ర పాటవ పరీక్షవల్ల భారత జాతి గౌరవం పెరిగినదని లోకజ్ఞానికి చెందిన ప్రముఖ మతనాయకుడు మౌలానా అబ్బాస్ రజ్వీ నేడిక్కడ ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు

ఇటీవలి కాలంలో పొరుగుదేశం దురాక్రమణ జరిపినపుడు, దురాక్రమణను తిప్పికొట్టి ఏకపక్షంగా కాల్పుల విరమణ చేసిన భారతదేశం తాను ఆక్రమించుకున్న కొన్ని భూభాగాలను, మొత్తం యుద్ధఖైదీలను అప్పగించి తనశాంతి ప్రియత్వాన్ని చాటి చెప్పినది. అలాంటి శాంతి కాముక దేశం అణ్వస్త్ర పాటవపరీక్ష జరిపినందువల్ల ప్రపంచంలోని ఏదేశంకూడా ఆందోళన చెందవలసిన అవసరంలేదని శ్రీరజ్వీ అన్నారు

అణుశక్తి కమిషన్ అధ్యక్షులుగా శాస్త్రజ్ఞులకు సమయోచితమైన సలహాలు ఇచ్చి అణుశక్తి సాధనం పాటవపరీక్షను విజయవంతం చేయడానికి దోహదం చేసారని ప్రధాని శ్రీమతి గాంధీని అభినందిస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఎం. హాషిం ఒక ప్రకటన చేసారు

అణుశక్తిరంగంలో సాధించిన ప్రగతి మనదేశం ఆర్థికాభివృద్ధికి తోడ్పడగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు.

శ్రీనగర్‌లో సెనెగల్ అధ్యక్షునితో ప్రధాని ఇందిర చర్చలు

శ్రీనగర్, మే 19 (పి.టి ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, సెనెగల్ అధ్యక్షుడు లియోపోల్ సెంఘార్ వివిధ విషయాలపై చర్చలు నేడు ఇక్కడ జరిపారు. రెండురోజులు కాశ్మీర్ సందర్శనకై వచ్చిన వీరిద్దరు ఢిల్లీనుండి విమానంలో నేటి ఉదయం ఇక్కడకువచ్చిన తర్వాత కొద్దిగంటలలోగా తొలిదశల చర్చలు ప్రారంభమైనాయి.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సెనెగల్ అధ్యక్షుడు ఇరుదేశాల విదేశాంగ మంత్రులతోసహా తమ ప్రతినిధివర్గాలతో కలసి జరిపిన చర్చలు మూడు గంటలు పేపు సాగాయి.

భారత ప్రధాని ఇండియా సందర్శిస్తున్న విదేశీ ప్రముఖునితో కలసి శ్రీనగర్ వచ్చి- అధికారికంగా చర్చలు జరపడం ఇదే మొదటి సారియనని భావిస్తున్నారు ఇరుదేశాల ప్రతినిధి బృందాలు జనవరిలోనే చర్చలు జరిపారు.

వాయుకులు ఇద్దరు తిరిగి రేపు చర్చలు జరుపుతారు. చర్చల అనంతరం వారు ఢిల్లీకి తిరిగి వెళ్లుతారు.

శ్రీమతి ఇందిరాగాంధీ, లియోపోల్ సెంఘార్ తమ ప్రతినిధివర్గ సభ్యులతో సహా "ఫ్లవ్రాక" ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చినపుడు జమ్మూ-కాశ్మీర్ గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా, ముఖ్యమంత్రి శ్రీ సయ్యద్ మీర్ ఖాసిమ్, హోంశాఖ సహాయమంత్రి ఉమా భారతి ఉన్నతాధికారులు సైనికాధికారులు స్వాగతం చెప్పారు.

నమ్మెనుండి ఉత్తరరైల్వే లోకో-మెకానికల్ సిబ్బంది ఉపసంహరణ

ఉత్తరరైల్వే లోకో-మెకానికల్‌సిబ్బంది పనిచేయడానికి తిరస్కరించి చేస్తున్న సమ్మెను వెంటనేవిరమించుకోవడానికి నిర్ణయించినది. వెంటనే పనులకు తిరిగిహాజరు కావలసినదిగా ఈ సంఘం తన సభ్యులకు విజ్ఞప్తి చేసింది.

దిబ్రూగఢ్ సమీపాన రైలుమార్గంపై స్లీపర్ మేకుల తొలగింపు

గౌహతి మే 19 (పి టి ఐ)

ఈశాన్యసరిహద్దు రైల్వేలో దిబ్రూగఢ్-తిన్‌సుకి సెక్షనలో రైలు మార్గంపై 182 స్లీపర్ మేకులను తొలగించి ఉన్నట్టు నేడు కనుగొన్నారు.

ఇది విధ్వంసక చర్య కావచ్చునని అనుమానం కలగుతున్నదని రైల్వే అధికారి ఇక్కడ విలేకరులతో చెప్పారు.

నాగాంగ్ జిల్లాలో లుమ్‌డింగ్ రైల్వే జంక్షనలో రైల్వే కర్మాగారం జారికి, సమ్మె దారులకు మధ్య నిన్న మధ్యాహ్నం ఘర్షణ సంభవించిన అనంతరం కాలనీలో కర్ఫ్యూ విధించారు. ఘర్షణలో పలువురు పోలీసులు, కొందరు రైల్వే ఉద్యోగులు గాయపడ్డారు. అనేకమందిని అరెస్టు చేశారు కాలనీలో నేడు పరిస్థితి సాధారణంగా ఉందని అధికారికంగా ప్రకటించారు.

మరి 25 వేల మంది డ్యూటీకి హాజరైనట్టు ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, మే 19

గత ఇరవైనాలుగు గంటలలో వివిధ రైల్వే మండలాలలో మరూరు మరో 25 వేల మంది ఉద్యోగులు తిరిగి పనులకు హాజరయ్యారనీ, ఇందువల్ల దేశంలో వివిధ ప్రాంతాలలో పాక్షికంగా గూడ్సు రైళ్ల నిర్వహణ పరిస్థితి గణనీయంగా మెరుగైందనీ రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ చెప్పారు.

గత ఇరవైనాలుగు గంటలలో అగ్నేయ రైల్వేలో 3,700 మంది ఉద్యోగులు తిరిగి పనులలో చేరారు. తూర్పు పరిహద్దు రైల్వేలో మరో మూడువేలమంది, తూర్పు రైల్వేలో 2,600 మంది ఉద్యోగులు పనులకు హాజరు అయ్యారు. ఇతర రైల్వే మండలాలలోకూడా పెద్దసంఖ్యలో ఉద్యోగులు తిరిగి పనులకు హాజరయ్యారు.

బెంగాల్ బీహార్ రాష్ట్రాలలోని బొగ్గు గనులకు బొగ్గు నింపే నిమిత్తం 6,100 బాగ్గను వంపారనీ నిన్న తూర్పురైల్వేలో అస్సామ్‌లోని తేయాకు తోటలకు వంపేందుకు రెండు ప్రత్యేక రైళ్ళలోనూ, టీబోర్డ్ పేపర్ మిల్లులకు వంపేందుకు ఒక ప్రత్యేక రైలలోనూ బొగ్గు నింపారని అధికారి తెలియజేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎరువులు పంపడానికి, సిమెంటు, కాగితం, విలువ ఉందని పరుగులు రవాణాను రైల్వేలు ఇంకా ఎక్కువగా నిర్వహిస్తున్నాయని కూడా ఆయన తెలియజేశారు.

తూర్పు రైల్వేలోని మొగల్ సరాయ్ యార్డులో దాదాపు మామూలు పరిస్థితి నెలకొన్నదనీ, తయారులనుండి బొగ్గుబేరవేసే 20 ప్రత్యేక రైళ్ళను విద్యుదుత్పాదన కేంద్రాలకూ, ఉత్తర ప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలకూ పంపారని అధికారి చెప్పారు.

ఈశాన్య సరిహద్దు రైల్వేలో గూడ్సు రైళ్ళ నిర్వహణ పరిస్థితి మరింత మెరుగైందని కూడా ఆయన తెలియజేశారు.

బొంబాయి, కలకత్తా నగరాలలో సబర్బన్ రైళ్ళను ఇంకా ఎక్కువగా నడపడం సాధ్యమైందని రైల్వేల ప్రతినిధి చెప్పారు.

వివిధ రైల్వే మండలాలలో క్రమంగా సాధారణ పరిస్థితులు వెలకొంటున్నందువల్ల రైల్వేలు మరిన్ని పాక్షికంగా రైళ్ళను పునరుద్ధరిస్తున్నాయనిఆయనతెలియజేశారు దక్షిణ రైల్వేలో బోనస్, మలబార్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళను, దక్షిణ మధ్య రైల్వేలో మద్రాసు-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌రైలును నేటినుండి పునరుద్ధరిస్తున్నారు. సియాల్దా-జమ్మూతావీ హౌరా-ఢిల్లీ. పాటలీపుత్ర ఎక్స్‌ప్రెస్ రైళ్ళను రేపటినుండి పునరుద్ధరించారు దక్షిణ రైల్వేలో ఐలాండ్ ఎక్స్‌ప్రెస్‌ను రేపటినుండి తిరిగి నడుపుతారు.

ప్రత్యేక పర్ణసమ పెరాగంతో

గరిష్ఠ ఉత్పత్తి సాధన

ఉత్పత్తి దారులకు కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యం సలహా

న్యూఢిల్లీ మే 19 (పి.టి.ఐ.)

కార్మికులు పాత్రమైన కోర్కెలను సంస్థ మతిరేక విధానాలను గట్టిగా ఎదుర్కొనవలసి ఉన్నప్పటికీ యాజమాన్యంలో సామరస్య సంబంధాలను పరిరక్షించుకోవలసిన ఆవశ్యకత కలదని పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ 24వ వార్షిక సమావేశాలు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేశారు.

విద్యుత్శక్తి కొరత వారి రామికసంబంధాలు సరిగా లేకపోవడమేవేటి ఈ రోజులో పరిశ్రమలు ఎదుర్కొనే కొత్త సమస్యలు అని, కార్మికులన్నంత మా అలా మన విధానాన్ని సడలించాలని కార్మికుల సహకారం పూర్తిగా ఉంటే తప్ప ఉత్పత్తి లక్ష్యాలను సాధించలేమని పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి తెలిపారు.

ఉత్పాదకత పెరిగి పూర్తిగా వినియోగించుకోవాలని ముడిసరుకులను విద్యుత్శక్తిని వృథాకాకుండా సరిగా వినియోగించుకోవాలని ప్రధానోద్యోగులను తమకొనసాగానికి ఉత్పత్తిని పెంచడమే సరియైన మార్గమని ఉన్న సౌకర్యాలను వినియోగించుకొని ఉత్పత్తిని పెంచాలని అవసరాలకు సరిపోను ఉత్పత్తి లేక పోవడంవల్లనే ధరలు పెరుగుతాయని సుబ్రహ్మణ్యం అన్నారు.

విద్యుత్శక్తి ఉత్పాదనను పెంచడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని పారిశ్రామికాభివృద్ధి మంత్రి వివరించారు.

ఈ పరిశ్రమలు స్థానికంగా అభివృద్ధి చెందడానికి ఎగుమతి పరిశ్రమలు సాధించాలని కోరారు. ఇంజినీరింగ్ వస్తువుల్ బాక్ మార్కెట్ పెరుగుతున్నదని రాజకీయ పరిస్థితులు విధానాలు ఇవ్వకపోవడం చట్టబద్ధం లేకుండా అని ఆయన కోరారు.

ఇప్పటికీ సమ్మెలోఉన్న సిబ్బంది పనిలోకి రావాలని అభ్యర్థన

దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం ప్రకటన

సికింద్రాబాద్, మే 19.

తగిన పొదుపుచర్యలకు ఏర్పడిన పరిస్థితుల్లో సంస్థ నష్టపోకుండా ఇప్పటికీ సమ్మెలో కొనసాగిస్తున్న కొద్ది మంది ఉద్యోగులు కూడా తక్షణమే పనిలోకి రావాలని, ఇది వారికి శ్రేయస్కరమనీ ఐ.ఎన్.టి.యు.సి. అనుబంధ సంస్థ దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది సంఘం (ఎస్టాబ్లిషుడ్ సంఘ) విజ్ఞప్తి చేసింది.

సంఘ కేంద్ర కార్యనిర్వాహక వర్గ సభ్యులు, కార్యకర్తలు సిబ్బంది సమ్మె పరిస్థితి పరిశీలించారు.

శాంతి భద్రతలను కాపాడటానికి పోలీసులు చేసిన త్యాగాలకు ఎర్పాట్లవల్ల సమావేశం హర్షం ప్రకటించింది.

రైళ్లు సక్రమంగా రాకపోకలు సాగించడానికి సిబ్బంది తోడ్పడుతుందని సంఘం హర్షం వ్యక్తం చేసింది.

కొందరు అధికారులు సిబ్బందిలో నైతికస్థైర్యం కలిగించడానికి వత్తిడిని తగ్గించడానికి సంఘం సమర్థించింది.

ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ భారాన్ని తగ్గించే సంకల్పం

చౌక ధర దుకాణాల సౌకర్యాన్ని తక్కువ ఆదాయ వర్గాలకు పరిమితం చేసే సూచన

న్యూఢిల్లీ, మే 19 (పి.టి.ఐ.)

ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా ఆహార ధాన్యాల పంపిణీ భారాన్ని గమనార్హంగా తగ్గించివేయాలని ప్రతిపాదన వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిశీలనలో ఉన్నది.

తక్కువధర పథకంలో వ్యవసాయ ధరల కమిషన్ అందజేసిన నివేదికలోని సిఫారసుల మేరకు ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. ఓపెన్‌మార్కెట్‌లో ఎక్కువగా అహారధాన్యాలు అమ్మి లబ్ధి పొందకపోతే ఉద్దేశ్యే ప్రభుత్వం గోదుమ సేకరణ విధానాన్ని సవరించనది.

ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ భారాన్ని తగ్గించడానికి చౌకధర దుకాణాలద్వారా తక్కువధరలకే అహారధాన్యాలను కొనుక్కునే వేతనం వ్యక్తులకు పరిమితం చేయాలని ఆలోచిస్తున్నారు.

ఉద్యోగులకేసే వారికి లేక వ్యక్తి పరిశ్రమలు కార్మికులు ఉన్న వ్యక్తులకు ఆదాయంపన్ను చెల్లించినవారికి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థనుండి పదార్థాలను అమ్మకుండా చేయడం అనే ప్రతిపాదనకూడా ఆలోచనలో ఉన్నది.

వివిధ వృత్తులవారి వివరాలు సేకరించి గుర్తించేటట్లు ఉద్దేశం. షాపులు లేక వ్యాపారస్థులు గుర్తిస్తారు. హోటళ్లు అహారశాలలో పనిచేసేవారు తదితర అల్పదాయ వర్గాలకు మాత్రమే తక్కువధరకు ధాన్యాలు పొందే అవకాశాన్ని కలిగించాలనే ప్రతిపాదన కూడా పరిశీలనలో కలదు.

గ్రామీణ పాంతంలో సభ్యులుగా పని చేయడంలేని కొందరుకూడా ఎత్తివేసారు ఈ సీజన్‌లో గోదుమ సేకరణ 4.5 లక్షల 25వేల టన్నులు మాత్రమే జరిగినది గత సంవత్సరం ఇదేకాలంలో 19 లక్షల టన్నుల గోదుమను సేకరించగలిగారు.

అఖిల భారత్ రిజర్వేషన్ ఇతర అదికార ఏజన్సీలు సేకరించిన గోదుమ 60 వేల టన్నులు మాత్రమే మే మొదటివారం నాటికి వ్యాపారస్థులు పెట్టిపోయినట్లు గోదుమ 4.5 లక్షల 25వేల టన్నులలో అధికభాగం ఉన్నది.

మాజీ సైనికులకు ఉద్యోగాల రిజర్వేషన్

న్యూఢిల్లీ మే 19

రక్షణదళాల మాజీ సిబ్బందికి ఉపాధి కల్పించేదుకుగాను ప్రభుత్వం వారికి మూడుతరగతి ఉద్యోగాలలో 10 శాతాన్ని, నాలుగవ తరగతి ఉద్యోగాలలో 20శాతాన్ని కేటాయించింది. నాలుగవ తరగతి ఉద్యోగాలకు సంబంధించి విద్యార్హత, వయస్సు నిబంధనలను కూడా ప్రభుత్వం సవరించింది.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న పరిశ్రమల సంస్థలలో మూడవ తరగతి ఉద్యోగాలలో 17 పాయింట్ 5 శాతాన్ని, నాలుగవ తరగతి ఉద్యోగాలలో 27 పాయింట్ 5 శాతం మాజీ సైనికులకు కేటాయించాలని ఆదేశాలు జారీచేయగా ఈ పాలిసీ కంటే మాజీ సైనికులకు ఉద్యోగాలు ఇవ్వాలని జాతీయం చేయబడిన బ్యాంకులను కూడా ప్రభుత్వం కోరింది.

వచ్చే రెండేళ్ళలో అదనంగా 54 లక్షల కిలోవాట్లవిద్యుదుత్పత్తి

న్యూఢిల్లీ, మే 19

కేంద్ర ప్రభుత్వ విద్యుదుత్పత్తి కార్యక్రమాల మంత్రి శ్రీ కె. పి. పి. ఇటీవల తరిదాబాద్ పరిశ్రమలసంఘం లాలూరు 22వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ బిదవ పంచవర్ష పథకానికి మొదటి రెండు సంవత్సరాలలో అదనంగా 54 లక్షల కిలోవాట్లు విద్యుత్శక్తి ఉత్పాదన పారంభం కాగలదనీ, తాలగవ ప్రణాళిక మొత్తం అయిదు సంవత్సరాలలోనూ కలిపి 11 లక్షల 40 వేల కిలోవాట్ల విద్యుత్శక్తి మాత్రమే అదనంగా ఉత్పత్తి అయిందనీ తమ అదనపు ఉత్పాదనలో చెప్పుకోదగినంత ఎక్కువగా ఉత్తర ప్రాంతంలో ఉత్పత్తి కాగలదనీ తెలియజేశారు.

పశ్చిమ రైల్వేలో గూడ్స్‌బండ్ల రాకపోకలు మెరుగు

బొంబాయి, మే 19 (పి.టి.ఐ.)

పశ్చిమరైల్వేలో వేసవి 271 వాగన్‌లలో అహారధాన్యాలను విదేశాలనుండి పోలో 182 వాగన్‌లు మీటర్‌గేజ్.

పశ్చిమరైల్వే విడుదల చేసిన ప్రకటన ప్రాడ్‌గేజ్‌మార్గాలలో గూడ్స్‌బండ్ల రాకపోకలు 90శాతానికి పెరిగాయని మీటర్‌గేజ్ మార్గాలపై 91శాతానికి పెరిగాయని తెలియజేసున్నది.

బొంబాయి ప్రాంతం వెనకబాటులోని ఈ మండలంలో కూడా కొత్త సిబ్బంది నియామకం సంఖ్య 15.శాతం ఉన్నది. వేసవిలో తీవ్రమైన సమస్యగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

సమాజావసరాలకు తగిన విధంగా ఇంజనీరింగ్ విద్య

కేంద్రమంత్రి నూరుల్ హసన్ సూచన

న్యూఢిల్లీ, మే 19

ఇంజనీరింగ్ విద్య, శిక్షణ కార్యక్రమాలు సమాజ అవసరాలకు అనుగుణంగా మలచవలసినదిగా కేంద్ర విద్య, సాంఘిక సంక్షేమ, సాంస్కృతిక శాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ దేశంలోని సాంకేతిక విద్యాసంస్థలకు విజ్ఞప్తి చేశారు. మొన్న ఉదయం ఇక్కడ జరిగిన అఖిలభారత సాంకేతిక విద్యా వ్యవహారాల మండలి ఇరవై రెండవ సమావేశంలో అధ్యక్షోపన్యాసం జరుపుతూ ప్రొఫెసర్ నూరుల్ హసన్ ఈ విజ్ఞప్తి చేశారు.

మన ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల అభివృద్ధికి కావలసిన సాంకేతిక అంగబలాన్ని సమకూర్చుకోగలిగామనీ, ఇక సాంకేతిక విద్య, శిక్షణ కార్యక్రమాలను సమాజానికి ఉపయోగపడే విధంగా రూపొందించడం మన ప్రధాన లక్ష్యం కావాలనీ ఆయన అన్నారు.

ప్రస్తుతం దేశంలోని సాంకేతిక విద్యా సంస్థలలో ఇంజనీరింగు డిగ్రీ తరగతులలో 25 వేల మంది చదువుకోడానికి ఏర్పాట్లు ఉన్నాయనీ, ఈ సదుపాయాన్ని పూర్తిగా వినియోగించుకోగలిగితే బదవ, అదన పథకానికి కాలంలో అవసరాలకు తగినట్లుగా ఇంజనీరింగు పట్టభద్రులు లభ్యం అవుతారని ప్రొఫెసర్ హసన్ చెప్పారు.

సాంకేతిక విద్య, సాంకేతిక శాస్త్ర రంగాలకు చెందిన నిపుణులతోకూడిన అఖిలభారత సాంకేతిక విద్యావ్యవహారాల మండలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకూ, సాంకేతిక విద్యాసంస్థలకూ సలహాలనిచ్చేందుకు ఏర్పాటైంది.

ప్రతిపక్షాలు దేశానికి హానికలిగిస్తున్నాయని కేంద్రమంత్రి విమర్శ

హైదరాబాద్ మే 19 (పి.టి.ఐ.)

ప్రతిపక్షాలు నిర్వర్తించుకున్న పాత్ర దేశ సంక్షేమానికి దోహదకారిగాలేదని కేంద్రసమాచార శాఖల ఉపమంత్రి ధర్మ వీర్‌సింగ్ అన్నారు.

పనుతపరిస్థితులలోయుద్ధసమయంలోపాత్రపై అనుసరించిన ధోరణి సరంగినూ ప్రతిపక్షాలు మనదేశంలో పెక్కు గూపులుగా చీలిఉన్నాయని తానికి సరియైన జాతీయ దృక్పథంకార్యక్రమ విధానంలేదనీ తమ బలహీనతలనుకప్పిపుచ్చుకోడానికి కల్లోలాలను సృష్టించుతున్నారనీ ఆరోపించారు. అని దేశానికేసే పేనకత్వ నష్టం అధికంగా ఉన్నాయని ఆయన అన్నారు.

విద్యావంతులలో నిరుద్యోగం పెరుగుతున్నదనీ ఈ సమస్యపరిష్కారానికి అందా సాయపక్షులు కృషి చేయాలని ఆయన కోరారు.

తొలుత రాష్ట్ర రవాణాశాఖ మంత్రి కె. తొక్కారావు సరంగినూ సాంఘిక ఆర్థిక సమస్యల పరిష్కారానికై యువకుల దళాన్ని సిద్ధంచేయవలసిన అవసరం కలదన్నారు.

రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. శాఖ కార్యదర్శి కె. ఎం. ఖాన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆయన రైల్వే సమ్మె విషయంకు ఐ.ఎన్.టి.యు.సి. కేసిన కృషిని వివరించారు.

ట్రయిను సర్వీసులపై ప్రభుత్వ ప్రచారానికి సమన్వయ కమిటీఏర్పాటు

న్యూఢిల్లీ మే 19 (పి.టి.ఐ.)

రైల్వే సిబ్బంది సమ్మె రోజు శాంతియుతమైన యదా ప్రకారం నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తెలుపుతూ ప్రకారం పాటుకోవడం అవసరం సామ గిని కూడా సమ్మెగా రకాలా చేయలేక పోయారని రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ కమిటి నేడు పేర్కొన్నది.

ఉత్తర ప్రదేశ్, బీహార్, ఒరిస్సా, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలలోని పెక్కు పారిశ్రామిక కేంద్రాలు సుమారు అందిన సమాచారాన్ని అనుసరించి కొన్ని దముడు, ఇతర ముఖ్యకేంద్రాలు కొరతవల్ల వేలమంది కార్మికులు పనిలేకుండా ఉండిపోయినారని ఈ కమిటి పత్రికా తెలియ చేశారు.

హర్యానా గుజరాత్, ఉత్తర ప్రదేశ్‌లోని విద్యుత్ ఉత్పాదక కేంద్రాలు మూతబడే స్థితిలో ఉన్నాయని పెట్రోలియమ్ ఫ్యాక్టరీలు మూతపడితాయని ఈ ప్రకటిని తెలిపారు.

గ్యాంగ్‌మెన్‌లు సమ్మెలో ఉన్నందున అలాంటోట్ల రైలుబండ్లు పట్టాలతప్పాయని కాలా ప్రదేశాలలో రైలుదాడులు సత్యంగా లేవని ఈ ప్రకటిని పేర్కొన్నారు.

ప్రభుత్వ వైఖరికి ఫెర్నాండెజ్ విమర్శ

న్యూఢిల్లీ, మే 19 (పి.టి.ఐ.)

రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ కమిటీ కార్యాచరణ సంయోజకులు సమావేశం కావడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తే తప్ప పనుత పరిస్థితి కొనసాగగలదని జాతీయ సమన్వయ కమిటి అధ్యక్షులు జార్జి ఫెర్నాండెజ్ తిహార్ జైలు నుండి జయప్రకాశ్‌నారాయణకు బ్రాహ్మణ లేఖలో తెలియ చేశారు.

తాము తెలుపు ఉన్నదున ఎట్టి నిర్ణయాలను తీసుకొనలేక పోతున్నామనిన్ని నిర్ణయాలను రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయకమిటి దాని కార్యాచరణ సంఘం తీసుకొనవలసి ఉన్నదని ఫెర్నాండెజ్ ఆ లేఖలో పేర్కొన్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని బట్టి సమ్మెను కొనసాగించడం తప్ప రైల్వే సిబ్బందికి గత్యంతరం లేదని ఫెర్నాండెజ్ ఆ లేఖలో పేర్కొన్నారు.

పనుత పరిస్థితి

సమన్వయ కమిటీ సమావేశం

హైదరాబాద్, మే 19 (పి.టి.ఐ.)

రైల్వే సిబ్బంది సమ్మె రోజు శాంతియుతమైన యదా ప్రకారం నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తెలుపుతున్న ప్రకారం పాటుకోవడం అవసరాలను తొగ్గు పెట్టలేయడం వంటి అవసరం సామ గిని కూడా సమ్మెగా రకాలా చేయలేక పోయారని రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ కమిటి నేడు పేర్కొన్నది.

ఉత్తర ప్రదేశ్, బీహార్, ఒరిస్సా, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలలోని పెక్కు పారిశ్రామిక కేంద్రాలు సుమారు అందిన సమాచారాన్ని అనుసరించి తొగు దముడు, ఇతర ముఖ్యకేంద్రాల కొరతవల్ల వేలమంది కార్మికులు పనిలేకుండా ఉండిపోయినారని ఈ కమిటి పత్రికా తెలియ చేశారు.

హర్యానా గుజరాత్, ఉత్తర ప్రదేశ్‌లోని విద్యుత్ ఉత్పాదక కేంద్రాలు మూతబడే స్థితిలో ఉన్నాయని పెట్రోకెమికల్ ఫ్యాక్టరీలు మూతపడితాయని ఈ ప్రకటిని తెలిపారు.

గ్యాంగ్‌మెన్‌లు సమ్మెలో ఉన్నందున అలాంటోట్ల రైలుబండ్లు పట్టాలతప్పాయని కాలా ప్రదేశాలలో రైలుదాడులు సత్యంగా లేవని ఈ ప్రకటిని పేర్కొన్నారు.

బారైట్ ఖనిజం ఎగుమతుల అభివృద్ధికై నరసప్ప సూచన

తిరుపతి, మే 19 (పి.టి.ఐ.)

దమరు ఖనిజ కర్మాగారాలలో ఉపయోగించే ముఖ్యమైన రసాయనిక పదార్థం బారైట్ ఎగుమతుల అభివృద్ధి పరచవలసిన అవసరాలను రాయలసీమ వాణిజ్య-అభివృద్ధి కమిటి అధ్యక్షుడు శ్రీ కె. వి. నరసప్ప ఇక్కడ నొక్కి చెప్పారు.

శ్రీ నరసప్ప స్థానిక పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ దేశంలో బారైట్ ఖనిజం నవరులలో 70శాతం ఉక్కు కడప జిల్లాలోనే ఉన్నదని తెలిపారు.

బారైట్ ఎగుమతుల ద్వారా విదేశీమారకాన్ని ఆర్జించవచ్చునని కూడా ఆయన చెప్పారు.

జూనియర్ లెక్చరర్ల వేతనాలు పెంచాలని విద్యామంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 19 (ఎ.ఎన్.ఎన్.)

జూనియర్ లెక్చరర్ల వేతనాల సవరణ విషయాన్ని పేకమివనర్‌కు వదలి వేస్తున్నట్లు ఇటీవల తిరుపతిలో ప్రకటించిన విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుకు రాష్ట్ర జూనియర్ లెక్చరర్ల సంయుక్త కార్యాచరణ మండలి కన్వీనర్లు శ్రీయుతులు సి. హెచ్. గోపాలకృష్ణ, టి. లోకేశ్వర రావు విమర్శించారు.

జూనియర్ లెక్చరర్ల వేతనాల సవరణ విషయంపై ప్రభుత్వమే ఒక నిర్ణయం గైకొనాలని ఈ అంశాన్ని పేకమివనర్‌కు నివేదించినట్లయితే ఆవసరర కాలయాపన జరిగి జూనియర్ లెక్చరర్లకు మరిన్ని చిక్కులు ఎదురవుతాయని కూడా అభిప్రాయ పడారు.

జూనియర్ లెక్చరర్లకు 800 నుండి 600 రూపాయం వేతనం అనేలా కనీసం వేతనాలస్కేలు సవరించాలని కూడా విద్యామంత్రిని అభ్యర్థించారు.

కల్తీసారావల్ల 24 మంది మృతి

(1వ పేజీ తరువాయి)

తప్పుడే అద్భుతంగా చెప్పలేము.

వేద మధ్యాహ్నంలోగా మరణించినట్లు తెలిసిన 18 మందిలో ఆరుగురు పెద్దపత్తపూడి గ్రామస్థులు ఇద్దరు కె. పి. పర్కూ గ్రామానికి చెందినవారు. నలుగురు రేపేంద్రపాడు గ్రామానికి చెందినవారు ఇద్దరు చిలువూరు గ్రామస్థులు.

నలుగురు పెదపత్తపూడి గ్రామంలోనే మరణించారనీ, మిగతా పద్నాలుగు మంది దారిలోనూ ఆస్పత్రులలోనూ మరణించారని అంతకుముందు నమూనాలు అందింది.

ఈ సమాచారం అందగానే గుంటూరు ఉపకలెక్టర్ అన్న తికి చెందిన సీనియర్ డాక్టర్ బృందం హుటాహుటిన మంగళగిరికి వెళ్ళి అక్కడ ఆస్పత్రిలో ఉన్న వారికి చికిత్స ప్రారంభించింది.

గుంటూరు జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఈ గ్రామాలు వెళ్ళి స్వయంగా పరిస్థితిని చూచి వచ్చారు.

